ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.05.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ వ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరి ఎన్నికల ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతుంది. పశ్చిమా బంగా, అసోంలలో బీజేపీ హవా.. తమిళనాడులో సినీ హీరో విజయ్ కి చెందిన టీవీకే ఆధిక్యంలో దూసుకెళ్తోంది. కాగా, కేరళంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఫ్ ముందంజలో ఉంది.

2. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌కు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎదురుదెబ్బలాంటివని కేంద్రం హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు.

3. పశ్చిమ బంగా, అస్సాం, పుదుచ్చేరి లలో బీజేపీ పార్టీ పైచేయి సాధించడం ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.

4. ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీ, ఉద్యోగులు, పింఛనర్ల సమస్యలు సహా పలు అంశాలపై చర్చించనున్నారు.

5. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే వరుసగా తమపై కేసులు నమోదు చేస్తున్నారని BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఆరోపించారు.

**ఎన్నికల ఫలితాలు**

దేశ వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ట్రెండ్స్ ఆసక్తికరంగా మారుతున్నాయి. పశ్చిమ బంగాలో మొత్తం 277 స్థానాలకు గాను బీజేపీ 180 చోట్ల భారీ ఆధిక్యంతో దూసుకుపోతుండగా, అధికార తృణమూల్ కాంగ్రెస్ కేవలం 92 స్థానాలకే పరిమితమైంది. అసోంలోనూ బీజేపీ తన పట్టును నిలబెట్టుకుంటూ 80 స్థానాల్లో ముందంజలో ఉండగా, కాంగ్రెస్ 24 చోట్ల ఆధిక్యంలో ఉంది. మరోవైపు, తమిళనాడు రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ 109 స్థానాల్లో లీడ్ సాధించి తొలి ఎన్నికల్లోనే సంచలనం సృష్టిస్తోంది. ఇక్కడ ఏఐఏడీఎంకే 64 సీట్లతో రెండో స్థానంలో ఉండగా, అధికార డీఎంకే 40 స్థానాలతో మూడవ స్థానానికి పడిపోయింది. కేరళంలో కాంగ్రెస్ 56 స్థానాల్లో ఆధిక్యం కనబరుస్తూ అధికారం వైపు అడుగులు వేస్తుండగా, అధికార సీపీఎం 30 స్థానాల్లో ముందంజలో ఉంది. పుదుచ్చేరిలో అధికార ఏఐఎన్ఆర్సీ 10 చోట్ల, బీజేపీ, డీఎంకేలు చెరో 4 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం పలు రాష్ట్రాల్లో అధికార పక్షాలకు గట్టి ఎదురుగాలి వీస్తున్నట్లు విశ్లేషకులు తెలుపుతున్నారు.

డెస్క్

**బండి సంజయ్**

ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఈ ఎన్నికల ఫలితాలు ఎదురుదెబ్బ లాంటివని కేంద్రం హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సింది పోయి.. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు. దుకాణం యాజమాన్యంతో మాట్లాడానని, బాధితులకు అండగా నిలవాలని కోరానని అన్నారు.

పిటిసి, కరీంనగర్

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

దేశం కోసం ధర్మం కోసం త్యాగం చేసిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు సాకారం చేసే విధంగా పశ్చిమ బెంగాల్ లో బీజేపీ జయకేతనం ఎగురవేయడం సంతోషదాయకమని, 2011లో జీరోతో ప్రారంభించిన భారతీయ జనతాపార్టీ పశ్చిమ బెంగాల్ లో డబుల్ ఇంజన్ సర్కార్ కు దారితీయడం హర్షణీయమని సీఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో పార్టీ పైచేయి సాధించడం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పైన మీద ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. రానున్న కాలంలో పశ్చిమ బెంగాల్ అభివృద్ధి పథంలో నడుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. మే 10వ తేదీన జరగనున్న ప్రధానమంత్రి పర్యటనతో తెలంగాణలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎంఎస్ఎం

**భూమి పూజ - రాంచందర్రావు**

సికింద్రాబాద్ మైదానంలో ఈ నెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరగనున్న బహిరంగ సభకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని ఇవాళ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాంచందర్ రావు మే 10న జరగబోయే ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**బైట్ ... రామందర్ రావు**

ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... ఐదు రాష్ట్రాల్ ఎన్నికల ఫలితంపై అస్సాంలో, బెంగాల్ లో బీజేపీ దూసుకు పోతుంది అని, కేరళ, తమిళనాడులో కూడా మెజారిటీ సీట్లు వచ్చాయని అన్నారు.

**బైట్ ... ఈటెల రాజేందర్**

పిటిసి, హైదరాబాద్

**ఖమ్మం – తడిసిన ధాన్యం**

ఖమ్మం జిల్లాలో నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతుల పంట నీట తడిసింది. సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వాన పడింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో మొక్కజొన్న, ధాన్యం తడిసింది. ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్, ముదిగొండ, కొణిజర్ల తదితర మండలాల్లో అకాల వర్షం కురిసింది. మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాల వద్ద సొసైటీల ధాన్యంతో పాటు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న మొక్కజొన్న, ధాన్యం పూర్తి స్థాయిలో నీటమునిగింది. అలాగే కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న, ధాన్యం కూడా తడవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాగా తడిచిన మొక్కజొన్న, ధాన్యానికి నష్టపరిహారం చెల్లించాలంటూ తెల్దారుపల్లిలో రైతులు ధర్నా చేశారు. అధికారులు కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

పిటిసి, ఖమ్మం

**మంత్రివర్గ సమావేశం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం నేడు మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సమావేశం కానుంది. ఈ భేటీలో ప్రధానంగా తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం, ఎల్లంపల్లికి నీటి తరలింపునకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనే అవకాశం ఉంది. ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బిల్లులను వంద రోజుల్లో క్లియర్ చేసేందుకు అవసరమైన కార్యాచరణతో పాటు, ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కూడా మంత్రి మండలి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. వీటితో పాటు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కార్యక్రమాలు, ఇందిరమ్మ బీమా పథకం అమలుపై చర్చించనున్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై కూడా మంత్రివర్గంలో చర్చ జరిగే వీలుంది.

డెస్క్

**కేటీఆర్ పరామర్శ**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు సంగారెడ్డి జైలులో ఉన్న తమ పార్టీ నేత మన్నె క్రిషాంక్‌ను పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలతో యువ నాయకుడైన క్రిషాంక్‌పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని, స్టేషన్ బెయిల్ ఇవ్వాల్సిన కేసుల్లో కూడా 12 రోజులుగా జైలులో ఉంచడం దుర్మార్గమని ఆరోపించారు. రాష్ట్రంలో నేరాలను అరికట్టడం మానేసి, పోలీసులు ముఖ్యమంత్రి ప్రైవేట్ ఆర్మీలా మారి సోషల్ మీడియా పోస్టులపై కేసులు పెట్టడంలో బిజీగా ఉన్నారని కేటీఆర్ మండిపడ్డారు.

**పిటిసి, సంగారెడ్డి**

**అంతర్జాతీయ ఆక్వా పార్క్**

మంచిర్యాల జిల్లా, శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం సమీపంలోని గుడిపేటలో దేశంలోనే తొలి అంతర్జాతీయ ఆక్వా పార్క్ ఏర్పాటు కానుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు.

**బైట్ … ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యే**

పిటిసి, మంచిర్యాల

**ఆసిఫాబాద్ కలెక్టర్**

ఆసిఫాబాద్ జిల్లాలో ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని 15 మండలాల్లో కూడా 42 డిగ్రీల కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో అత్యవసరం అయితేనే 11 గంటల నుంచి 3 గంటల వరకు బయటకు వెళ్లాలని లేదంటే ఇంటికి పరిమితం కావాలని హెచ్చరించారు.

బైట్: జిల్లా కలెక్టర్ హరిత

పిటిసి, ఆసిఫాబాద్